

# వరుడు మారాలి

N.S.N. జవహర్‌లాల్

"శ్రీరంగం సార్..."

సిలోన్ మధుర సంగీత తన్మయత్వంలోంచి ఉలిక్కిపడి బయటపడ్డాను.

సంతకం పెడుతూ కంగారు పడ్డాను. మూడు వందల మైళ్ళ దూరంలో ఉన్నవృద్ధ తల్లి దండ్రులు ఒక్కసారిగా గుర్తుకొచ్చారు. చేతులు వణికినయి.

"రవి సీరియస్.స్టార్టు ఎట్ ఒన్సు" రూం.నెం. 4 మోడరన్ 'కేఫ్' విజయవాడ — రమేశ్ నుంచి వచ్చింది.

"పాపం...ఏమయిందో మీరు వస్తారని ఎంత విశ్వాసంతో ఈ విధంగా ఇచ్చిందాడో..."

శ్రీమతి ప్రోత్సాహ మిచ్చింది. మరో గంటలో విజయవాడకు 'ఎక్స్‌ప్రెస్' ఉంది అర్ధ గంటలో తయారయాను. నా మూడు రోజుల సెలవు చీటీని ప్యూనుతో ఆఫీసుకు పంపమని శ్రీమతి కిచ్చాను. నా ఆదుర్దా, అర్జంటు తెలుసున్న దానిలా 'ఎక్స్‌ప్రెస్' ఉరకలు వేస్తోంది. రైలు కూతలు పట్టాల టకటకలు ఇవేమీ నాకు పట్టలేదు. వెనకకి పరుగిడుతున్న పంట పొలాలు, చెట్లు చేమలు దూరాన కొండలు నాచేత అంతగా ఆకర్షింపబడలేదు.

రవిబాబు ఎంత ఉషారుగా ఉంటాడు. ఒకచోట కూర్చొనే రకం కాదు. ఎప్పుడూ క్రొత్తదేదో కని పెడుతూ...ఏదేదో చేస్తూనే ఉంటాడు. మా స్నేహం ఎంతో పురాతనమైనది. నాకు బాగుర్తు వాడు ఒకసారి ఉత్తరంరాస్తూ మనస్నేహం భారత ప్రభుత్వ ఫారిన్ పాలసీ అంత పవిత్రమైనదని హిమాచలాలంత దృఢంగా విస్తరిల్లిందని, బె ఆఫ్ బెంగాల్ అంత అగాధమైందని, బంగ్లా ప్రజలు మనకు అల్లుకున్నంత ప్రగాఢమైందని రాశాడు. 'అంతా తప్పు' అని అనలేను సరిగదా 'కొంత వరకూ ఒప్పే' అన్న విషయం కాదలేను. ఇద్దరి మధ్య అసలు అరమరికలు లేవు. మా స్నేహ లతకు పాదుచేసి నా శ్రీమతి పొదుపుగానే నీరు పోసింది. పది మందిలో పుట్టి పెరిగిన నా బంధు వర్గం కంటే అతి సన్నిహితంగా నాకు వాడు తయారయితే తండ్రి లేని వాడికి సాక్షాత్తూ గార్డియన్ నేనే లాగా ఉంటుంది మా ఇన్‌టిమెసీ. నెల్లూరులో చాలాసేపు ఆగింది ఎక్స్‌ప్రెస్. ఇంజను రిపేరుసుకుంటూ రైల్వే ఉద్యోగస్థులు దానిచుట్టూ చేరి కుస్తీ పడుచున్నారు. నాలుగైదు పదార్లుచేసి. ఒక స్పెషల్ టీ త్రాగి సిగిరెట్ వెలి గించాను. రైలు బయలుదేరింది. మళ్ళీ నా అను మానాలు తలలెత్తినయి.

వాడికి స్కూటరు పిచ్చి. వాడి స్నేహితులు పైలా పచ్చీసుగాళ్ళు... విజయవాడ రోడ్లలో ప్రమాదమేమీ జరగలేదుకదా! రవికి నిజంగా సీరియస్ అయి .. చనిపోతే. అమ్మో! పాడు ఆలోచన నర్వెస్‌వాక్ ఒక్కసారిగా బిగిన్ అయింది, ఆస్ప్రిన్ ఎఫెక్టు అనుభవిస్తూ కృంగిపోయాను. మొన్న మా వాడికి ఒకడికి స్కూటర్ ఏక్సిడెంటు ఆ వేండేకి. తలకంతా కడతారు, మొహం కన బడదు. చంకలో కర్రవస్తుందేమో .. మైగాడ్... భరించలేక పోయాను పన్నెన్ను. అయినా వెధవ ఇకానమీ చూసబోతే ఫలానా అని వైర్‌లో తెలుప గూడదూ!

గతడిసెంబరులోనే వాడి పెళ్ళి చేయాలను కున్నట్లు తెలియవచ్చింది. పిల్లల వేటలో ఉన్నానని ఆ మధ్య ఉత్తరంకూడ రాసాడు,

ఈ రకపు ఆలోచనలతో, అనుమాన పెను భూతాలతో నా మనసు వికలం చెందుతుంటే.

రైలు ఊపులు నిర్దాక్షిణ్యంగా నా వంటిని హూనం చేస్తున్నాయి.

విజయవాడ రానేవచ్చింది. జనం రద్దీ తోసు కుంటూ స్టేషన్ బయటపడ్డ నన్ను సాక్షాత్తూ రిక్షా వాళ్ళు వెలానుకుపోయారు "నా రిక్షా' నా రిక్షా' అంటూ,

రవిని ఎలా చూడవలసి వస్తుందో భగవాన్!

"మోడరన్ కేఫ్‌కు పోనీ .." రిక్షా ఎక్కుతూ అన్నాను.

బరువుగా వుంది హృదయం. రిక్షాదిగిన వేను టోర్డుచూసాను. నిజం నాలుగో నెంబర్ అక్యు పెంటు రవిబాబె.

నాలుగో నెంబరు గది దగ్గరకు వెళ్ళాను, ఓరగా వేసుంది తలుపు గొంతు సవరించు కున్నాను. లోపల ఎవరివో గొంతులు, నాకు రెస్పాన్సులేదు. ధైర్యంచేసి తలుపు నెమ్మదిగా తోశాను. అక్కడి దృశ్యంచూసి ఒక్కసారిగా చకితుణ్ణయ్యాను.

పేకాల మధ్య సిగరెట్‌పొగలు వేళ్ళలో నాట్యం చేస్తున్న పేకముక్కలు, చుట్టూ త్రాగిన కప్పులు. హుషారైన స్నేహితుల లోంచి బహు ఆరోగ్యంగా ఎంతో ఠీవిగా కనిపించాడు రవిబాబు

అందరు నావంక చూసారు. దాని లెంప పగుల కొడదామనుకున్న. నా ఆ వేగాన్నికి సభ్యత అడ్డు వచ్చింది. తమాయించుకున్నాను. ముభావకంగా.

'రవి నీతో మాట్లాడాలి... అలా ఎక్కడి కయినా పోదాం... పద "అన్నాను. అతను అనుస రించాడు.

# 2

కృష్ణానది పరిసర ప్రాంతాలు, మహోన్నతమయిన గాంధీ స్థూపం, నగర విస్తీర్ణం కనకదుర్గ కొండ ఎక్కుతున్న మాకు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

'నీవింత సిల్లీగ ప్రవర్తిస్తావనుకోలేదురా రవి. 'నాన్నా పులి' వరుస అవుతుంది ఇలా చేస్తే నీవెంత సీరియస్‌గా ఉన్నావో అని అనకర్లావడిపోయాను .. అలాంటిది."

క్షమించరా ... పరిస్థితులు అలా తయారు చేశాయి నా బ్రతుకు నిజంగా సీరియస్‌గా ఉంది నీలాంటివారు జోక్యం కలుగజేసుకోకపోతే నీవనుకున్న కంగారు నిజమవుతుంది. నీవు తప్పక రావాలని అలా చేశాను." సంజాయిషీ చెప్పాడు రవి

"అసలు విషయం ఏమిటి? ఆ ప్రెండ్సు ఎవరు ఏమిటీ వేషం ప్రేమనగర్‌లో నాగేశ్వరరావులా... నవ్వుతూ అన్నాను. నేననుకున్న ప్రశాంత వాతావరణం గుడిమీద లభించింది. మామూలు పరిస్థితి మామధ్య చోటు చేసుకుంది. రవి కళ్ళలో నేనొచ్చానన్న తృప్తి స్పష్టంగా కనబడుతోంది

'అవునురా! అలా అడుగుతావనేకదా నిన్ను పిలిపించింది" హుషారుగా ప్రారంభించాడు రవి

'సరిగ్గా మధ్యలో 'డిస్టెర్బ్' చేసి నా 'మూడ్' చెడగొట్టవద్దు నా జీవితంలో అతిముఖ్య సన్నివేశాల్ని చెబుతున్నాను. నేనెంత సీరియస్‌గా చెబుతానో అంత సీరియస్‌గా నువ్వు వినాలి. చెబుతున్నా మధ్యలో..'

ఒరేయ్ నీ బిల్డప్పుకు పప్పులి స్టాపుపెట్టి అనవసరపు వాగుడు కట్టిపెట్టి అసలు సంగతి ఏమిటో శ్రావ్యంగా ఏడు."

నవ్వుకున్నాను

కృష్ణా బ్రిడ్జిమీద రైలు పోతూ ఉంటే దుర్గ కొండ మీదనుంచి ఆ సుందర దృశ్యం. చుట్టూ కనిపించే కొండలు, పొలాలు. ఇక్కడ స్థాపింపబడిన కనబడే గాంధీ స్థూపం, అష్టలు త్రోసుకుంటూ ఒయ్యారంగా ప్రవహిస్తున్న కృష్ణవేణి కళ్ళు త్రిప్పగలిగేంత వరకూ కనిపిస్తూ కనబడగలిగే నగరశోభను చూస్తుంటే న్యూయార్కు చూడనివాళ్ళకి న్యూఢిల్లీ వెళ్ళనివాళ్ళకి పెద్ద కన్ఫ్యూషన్ క్రియేట్ చేస్తుందనేది తథ్యం. శుభ్రంగా దులుపుకుని స్థిమితంగా కూర్చున్నాము

'నే ఇదివరలో నా పెళ్ళివిషయం నీకు రాశాను గుర్తుందా

'అవును రాశావ్'

"ఆ పెళ్ళిచూపులు అవటం. పిల్ల నాకునచ్చటం నే వారికి నచ్చటం అయిపోయినయిరా'

"సరి అయితే కట్నం అడ్డొచ్చిందా?'

"మొదట్లో అపశృతి ఆ విషయంలో పల్కినా తరువాత దానిమీద నాకు అమ్మకుకూడ పెద్ద పట్టింపు లేదురా."

రవీ ... ఇలా చెబితే నాకర్థం కాదురా ఏ ఇక్కట్లు దెవలప్‌మెంటు పూసగుచ్చినట్లు చెప్పరా.' అడిగాను శ్రద్ధగా.

రవిచెప్పడం ప్రారంభించాడు.

"డిసెంబరు 13వ తారీకున నేను, అమ్మ, అక్కయ్య బావలుకలిసి, నాలుగుపాళ్ళ వారుకబురు చేయగా. ఆరోజువారు స్వయంగా రావటంతో, బెజవాడ బయలుదేరాం పెళ్ళిచూపులకని. అమ్మ తెలుసు కొంత పట్టుదలమనిషి, దానికితోడు మామయ్యా గ్రైదెబ్బతో నాతొలిచూపులు ప్రారంభమయినయి.

మేమంతా వెళ్ళి కూర్చున్న తరువాత ఆ అమ్మాయి వచ్చికూర్చుంది కాలేజీలో చదువుతున్నారు. ఆ మర్యాదలు, పిల్ల తండ్రి వినయాలు నన్నుముగ్ధుణ్ణి చేసినయి. మావాళ్ళు పిల్లనేమయినా అడగమన్నారు కాని నాకు అనవసరం అనిపించింది. స్నేహితుడు రమేష్ ప్రోత్సాహంతో 'మీపేరు' అని అడిగాను 'లత' వీణమీటినట్లు సన్నిగాఏమి అడగొద్దన్నట్లు స్పష్టంగా వినవచ్చింది ఆమెకంఠం. సిగ్గుకప్పుకున్న ఆమెమోము ఎటో చూస్తోంది కాసేపుతరవాత అమ్మవారి ఇంటిలోకి వెళ్ళటం, జరిగింది నాన్ననన్ను ఏంచదివి? ఎక్కడ? ఎంతజీతం లాంటి మరికొన్ని ప్రశ్నలువేయటం .. అందరి పెళ్ళిచూపులలాగానే మామూలుగ ముగిసింది నాకు 'లత' మనస్ఫూర్తిగా నచ్చింది. లత నా అంతగా లైక్ చేయటానికి కారణం లేకపోలేదు ఆమెకు అంత చెప్పుకోతగినంత సిరిసంపదలు లేకపోయినా సత్సాంప్రదాయకుటుంబంలో జన్మించిన అమ్మాయి అందచందాలె లతకు స్వంత ఆభరణాలు. బెనారస్‌చీరె ఆదేరంగు ట్వింకిల్‌జాకెట్టు తలనుండి పిరుదులవరకు వేలాడుతున్న వాల్జడ జడనిండా విరజాజులు. మెళ్ళో పంటిపేటగొలుసు చేతులకు చెమ్కీగాజులు .. నుదుటిమీద తిలకం బొట్టు... చామంతిపూవులా హేమవర్ణంలో అప్సరలాఉంది... రియల్లి దాట్ బ్యూటిఫుల్ గర్ల్. రవి ఉత్తేజపూరితుడయాడు.

'ఆమె యౌవ్వన సౌగంధికాపరిమళాల గుబాళింపు నా హృదయవీణను ఒక్కసారిమీటి మధురమైన ప్రేమగీతాన్ని పలికించినయి .. నిజంగా నేను అదృష్టవంతుడననుకున్నానురా. నేనేది ఉంచుకోలేనన్నది నీకు తెలుసుగా అమ్మకు చెప్పేశాను. అమ్మకూడ సంతోషంగానే ఉంది. వాళ్ళ సాంప్రదాయాలు ఆచారాలు అమ్మకు బాగానచ్చినయి ..

రవి ఆగాడు జేబులోంచి సిగరెట్ పెట్టితీసి నాకొకటిచ్చి తనొకటి వెలిగించాడు సిగరెట్ రింగులొదలటంలో వాడగ్రగణ్యుడు. అందంగా రెండుమూడు రింగులు గాలిలో వదిలాడు.

'బోరుకొట్టినా, నీవు వినాల్సిందేరా, తప్పదు మళ్ళి ప్రారంభించాడు.

ఇంటికి వెళ్ళి మా నిర్ణయం రాస్తామని వచ్చిన మేము చర్చలలో దిగాం నాన్నగారు పోయినతరువాత ఇంటి బాధ్యతలన్ని [illegible] మా మామయ్యే చూస్తున్నారు. ఆయనమాట అమ్మకు వేదవాక్కే. పోతే ఇక్కడ మా మామయ్యను గురించి కొంతచెప్పాలి ఆయన పాతకాంగ్రెస్ టికెట్ మీద నుంచోబోతున్న ప్రాస్పెక్టివ్ ఎం.ఎల్.ఏ ప్రభుత్వం దృష్టిలోకి రాలేదుగాని ఆయన ప్రజ్ఞ అమోఘమయినదని తెలంగాణా ఎజిటేషన్ లాంటివి మా మామయ్యకు అప్పచెప్పి ఉంటే ఇన్ని రోజులు పెండింగులో ఉంచేవాడు కాదు, చాలామంది అంటారు. మామయ్యకున్న ఆలోచనలకు డిప్లొమసీకి, హైదరాబాద్ వెళ్ళడుగాని వెళితే ఓ చాన్సు ఉంటుంది. అయిదో లిస్టులోనైనా.

అటువంటి దీటులేని రాజకీయ వేత్త చేతిలో పడింది నా కేసు

ఆయన చెప్పేది ఆఖరు నన్ను చెప్పనివ్వడు. అమ్మ చెప్పింది వినడు."

"ఏం అబ్బాయి వాళ్ళకి మన సమ్మతం రాయకపోతే ఏం పద్ధతిరా' అని అమ్మ అంటున్నా పెడచెవిని పెట్టేశాడు.

నీకు తెలియదు అక్కయ్యా మనం బయటపడితే చులకనగా చూస్తారు. ఎంత పట్టినట్లూ నటిస్తే అంత గలగలమంటుంది, అయినా రోగం. ఎవరికోసం మోస్తారు చస్తున్నారు ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు గాక. లక్షణంగా ఉన్న సంబంధం పిల్లవాడు నచ్చాడనొకరి ఏం నాలుగు దినాలు తిరిగితేనే నలిగిపోతారా" మామయ్య టిపికల్ "అయినా నే చెప్పినట్లు చెయ్యండి' అంటూ జారీ చేశాడు, అమ్మతోబాటు నేకూడ తలూపాను చేసేదిలేక

డ్యూటీకి జాయిన్ అవటానికి వెళుతూ మాత్రం అమ్మతో ప్రత్యేకంగా చెప్పాను.

'ఏది ఏమయినా ఆ సంబంధం పోనీయొద్దూ' అని.

నా స్నేహితుడు వలంలో నా వ్యవహారంమీద ఒక కన్నేసి ఉంచి ఏదయినా ఇంప్రూవ్‌మెంట్సు ఉంటే వెంటనే రాయరా అని జాగ్రత్తలు తీసుకుని బయలుదేరాను.

కొన్నిరోజుల తర్వాత ఆఫీసునుంచి వచ్చిన నా రూమ్ తెరవగానే రెండు కవర్లు కనబడ్డాయి. ఒకటి బెజవాడనుంచి మరొకటి అమ్మనుంచి.

వలం. ఈ మధ్య లత ఉద్యోగానికి ప్రయత్నం చేస్తున్నట్లు చూచాయగా తెలిసిందని,త్వరగా బయలుదేరి రమ్మని రాశాడు.

అమ్మ. మామయ్య ఇంతవరకు మన నిర్ణయం రాలేదని వ్రాసింది

ఒళ్ళు మండింది మామయ్యమీద. అర్జంటుగా పదిరోజులు సెలవు పెట్టాను. ఆ రాత్రికి రాత్రే బయలుదేరాను అటో ఇటో తేల్చుకోటానికి

ఫాస్ట్' ఎంత తీవ్రంగా తిరుగుతున్న నాకు ఒక్క పోసింది మామయ్య ఇంట్లో.

అమ్మ బాధపడుతుందనిగాని మామయ్య మీద ప్రేమ గౌరవం అసలేలేవు సరిగదా. కాదో గొప్పో ఉన్న భయం కూడ మాయమవుతోంది ఆవేశం చేస్తుంది నా సర్వస్వం అభీష్టం అతని చేతుల్లో నలిగి పోతుంటే

ఏంరా? ఎప్పుడొచ్చావు' అని పలకరించాడు వినయంగానే ప్రారంభించి నా మనసు విప్పి చెప్పాను.

తండ్రి లేని నాకు ఆలోటు తీర్చుమన్నాను. నాన్నగారు బ్రతికి ఉంటే ఈపాటికి నాకు నచ్చిన లతతో పెళ్ళి చేసి ఉండేవారు అని స్పష్టంగా చెప్పాను. నా ఆర్గ్యుమెంటును తేలికగా తీసుకోవటమే కాకుండా తేలికగా నవ్వాడు.

'సరే ..నీ ఇష్టం రేపు నా బేంక్ పని మీద

# అతడు పుట్టినప్పుడు

— సాంధ్యశ్రీ

అతడు పుట్టినప్పుడు
ప్రకృతి పులకించలేదు...
యమునా ప్రవంతి పొంగలేదు...
పూలు గాలలేదు...
గాలిలో పుప్పొడి తేలలేదు

అభ్రఖండాలు ఆడలేదు
గాలి కెరటాలు పాడలేదు
మొగ్గలేవీ విప్పుకోలేదు...
నిగ్గులేవీ కప్పిపోలేదు....

అతడు పుట్టిన వేళ
అసమర్థుడు పుట్టిన వేళ
పగబట్టిన పాములు బుసాలు విడిచేవేళ
గూండా కూళ ఊళ వినిపించేవేళ...
ఆ వేళలు...

గూండా ఎండుగుండెలో చీకటికన్నాలు
గూండా కూళ ఊళలో ధర్మపన్నాలు
గూండా ఎదలో పొంగజారిన నీతినీడలు
గూండా మదిలో జాలిజారిన గుండెజాడలు ..

పాము పడగలో పగ
పడగనీడ ...పొగ

బక్కచిక్కిన అతనిలో వేదన ఇగుళ్ళు
బిక్కచచ్చిన అతని ఎదలో పగుళ్ళు...
అతడి [ఆ] కలికాలంలో పెరిగి...
ఎండిపోయిన అమ్మరొమ్ముల్ని పీల్చి...

చూస్తాడు ప్రీడలు
గుబులుకునే పీడలతో క్రీడలు
ప్రగతికి అడ్డుగోడలు
నీతిచచ్చి నిక్కబొడిచిననీడలు...

అతడెవరు....మనిషా...? ఋషా...?
కాదు. కాదు... సామాన్యుడు...
మనిషి...కర్మజీవి, కష్టజీవి
కార్మికజీవి...

---

ఎలాగూ వెళుతున్నాను ముచ్చటించి వస్తాను అన్నాడు

ఆయన ముచ్చటించడం అంటే ఏదో ముట్టించటమే నా భయం దాని. నేను కూడ బయలు దేరాను

ఉదయం పది గంటలకు మేము టౌను చేరుకున్నాము ఎక్కడ మరచి పోతాడోనని మామయ్యకు గుర్తు చేశాను. లతవాళ్ళ యిల్లు అక్కడికు దగ్గరే మామయ్య ప్యూనుతో మేము వచ్చామని. మాట్లాడాలని, రామచంద్రయ్యగారిని రమ్మని కబురు పంపాము 'వస్తున్నాను' అన్న తిరుగు కబురు వినినాకెంతగానో సంతోషం వేసింది ఆశ్చర్యం! ఒంటి గంట రెండు...అలా మూడయింది. కాని ఎవరు రాలేదు.

మామయ్య అహం దెబ్బతింది నా ఆశ చిత్తయింది

"ఇటువంటి వాళ్ళతో వియ్యం చేసుకుని ఏం నెగ్గుతారురా మీరు?"

మామయ్య విమర్శకు తిరుగు కనబడడంలేదు

మరోనెపంమీద ఆవేళ బెజవాడలోనే ఉన్నాను ఠలంతో వారి బోగట్టా చాలావరకు సేకరించాను మామయ్య నాకు వున్నట్లు సీతారామయ్య అ బాబాయి లతకు ఉన్నాడు. దూరాన్నుంచి చూపించాడు చలం. వచ్చే ఎలక్షన్సులో కొత్త కాంగ్రెస్ అభ్యర్థి అని ప్రాపకండా చేస్తున్నారట ఆయన శిష్యులు అబ్బో! అధికార కాంగ్రెస్‌వారి దర్పం ఆయన పెట్టిన గోల్డుఫ్రేమ్ కళ్ళజోడులోను, భుజం మీదనుంచి జారిపడుతున్న జరీ సిల్కు కండువాలోను మిలమిలా కనబడుతోంది ఈయనను చూసి సినిమా నాగభూషణం కాపీ కొడుతున్నాడో లేక నాగభూషణాన్నిచూసి ఈయన ఇమిటేట్ చేస్తున్నాడో తేల్చడం కష్టం. ప్రతిభా విశేషాలు అద్వితీయం మూడు పువ్వులు, ఆరు కాయలు పాదిక వేసాడంటే పారకపోవటం అనే సమస్యలేదు పథకం వన్నాడంటే కామరాజు పథకం గుర్తు రావలసిందే. సో పవర్ ఫుల్. ఏలుబడి అంటావా బిల్డింగు కట్టించటవాత ప్లాను సాంక్షన్ చేయించటం సమర్థుడు నేటి రాజకీయం ఉపయోగించుకోవడం లేదుగాని ... ఆయన సేవ తగుల్తే సేవాలు మంత్రివర్గం డిసాల్వేకాదు. అపొజిషన్ రాజకీయంనుంచి డిసప్పియర్ కావలసిందే ఇటువంటి మోసగాళ్ళకు మోసగాడిచేతిలో సాక్షాత్తు పేరిముద్దర్ల సమితి ప్రెసిడెంటుకన్న హీనంగాఉంది రామచంద్రయ్య పరిస్థితి. సర్వం అతనిమీద ఆధారపడితే, అన్నీ ఆయనే అడుక్కుంటుంటే ఉండికేం చేస్తుంది?"

రవి ఎంత చక్కగా చెబుతున్నాడు. శ్రోతగా వున్న నేనుకూడా లీనమయిపోతున్నాను. జంటలు జంటలుగా భార్యాభర్తలు చెట్టాపట్టాలేసుకుంటూ తిరుగుతున్నారు. మెట్లు ఎక్కేవారు ఎక్కుతున్నారు దీపాల కాంతిలో శోభాయమానంగాఉంది కనకదుర్గ ఆలయ ప్రాంగణం దూరాన్నుంచి గుడిగంటల చప్పుడు...మల్లికార్జున గుడినుంచి కనబడే ఆ గోపుర సౌందర్యం నన్నెంతగానో ఆకర్షిస్తున్నాయి.

'ఒకటిమాత్రం డిసైడ్ అయిపోయింది' రవి ప్రారంభించాడు

మామయ్య సీతారామయ్య చేతిలో చిత్తే.

మామయ్య ఆయనదగ్గరకు వెళ్ళడు. రామచంద్రయ్యను సీతారామయ్య రానీయడు.

ఇది ఇలా ఉండగ మరో మాట వార్త విన్నాను .." చిన్నగా నవ్వాడు రవి.

నాకు అర్థంకాలేదు కుతూహలంగా చూస్తున్నాను.

'ఈమధ్య కళ్ళజోడు వచ్చిన నాకు కళ్ళు కొంచెం ఎక్కువగా ఆర్పటం అలవాటయిందని నీకు తెలుసుగా. సీతారామయ్య నైస్‌గా ఎన్‌లార్జి చేసాడు దానిని ఆ దెబ్బతో వాళ్ళింట్లోవాళ్ళ అనుమానం నాకు 'రేచీకటి' వుందని. పైగా నేను ఎక్కువగ నవ్వుతానని. నవ్వుతున్నప్పుడు కులుకుతూ బుజాలు ఎగరేస్తానని ఈ విధంగా నన్ను చాలా క్రిటికల్ ఎనలైజ్ చేసాడు సీతారామయ్య. హతాశుడనై తలంతో అనేకానుకూడ. వాళ్ళకి నామీద యిష్టంలేక ఆ వేళ మామయ్య పిలిచినా రాలే దని నిర్ణయించాను. కాని అది చాలా 'రాంగ్ కన్‌క్లూజన్' ఎలాగంటావేమో ఆ వేళ దేముడు మేలుచేసాడు. సెంటరులో అజంతా హోటల్లో యాదృచ్ఛికంగా రామచంద్రయ్యగారు కలిసారు. చాలా సుముఖంగా ఉన్నాడు టిఫిన్, కాఫీ అయింతరువాత బిల్లు బలవంతాన ఆయనే యిచ్చాడు.

పర్శ్వత అడ్డువస్తున్నా ఆలస్యంచేస్తే కథ ఎటు తిరుగుతుందోనని నేనే కదిలేసాను.

"ఏమండీ ..ఆరోజు మీరు రాలేదే ... చాలా సేపు ఎదురు చూసాం. బహుశ రావాలని లేదను కుంటా..."

"ఎంతమాట బాబు. కొంత యింట్లోయిబ్బంది వచ్చింది. రాలేకపోయాను. మీ ఊరువచ్చి అమ్మ గారితో మాట్లాడదామని అనుకుంటున్నాను."

రాయలసీమలో పడిన వర్షంలా అతని మాటలు నాలో నూతన చైతన్యాన్ని కలిగించినయి. తిరిగి నాలో ఆశ రగులుకుంది. మరల మధురమైన ఆ వనిలత నా గుండెను అల్లుకుపోయింది.

ఆత్రంగా "ఎప్పుడు వస్తారు?" అని అడగ బోయి, తమాయించుకున్నాను. సంఘంలో సభ్యతకు ఎక్కువగా మార్పులు. ఈ విషయం మావాళ్ళతో కూడ నేను చెప్పలేదు. మరనాడు నా చిన్ననాటి స్నేహితుడు రఘుకలిస్తే అలా దగ్గరలో వున్న వాళ్ళ వూరువెళ్ళాను.

అనుకున్నట్లుగానే రామచంద్రయ్య రావటం, అమ్మ మామయ్యదగ్గరకు తీసుకునిపోవటం, మామయ్య అయిదువేలు అడగటం, ఆయన రెండు వేలు అనటం, నా మనసు తెలిసిన అమ్మ మూడు వేలకు బొత్తు కుదురడటం, ఆ విషయం ఆలో చించుకుని రాస్తాం అని తిరిగి ఆయనవెళ్ళటం జరిగి పోయినవి.

విషయంచెప్పిన అమ్మమీద విరుచుకుపడ్డాను.

"అసలు మామయ్యదగ్గరకు ఎందుకు తీసు కెళ్ళావు... నీవు మాట్లాడితే సరిపోయేదిగా. ఏమిటీ మర్యాద. ఆయన అయిదువేలు ఎలా తీసు కొస్తారు. కావాలని సంబంధం చెడగొట్టడం కాకపోతే?"

దేముడా! మా మామయ్యకు ఒక అరడజను ఆడపిల్లలు, ఇతరత్రా ఆర్థికస్తోమత లేకుండా ఉండే ఒక యన్. జి. ఓ. ఉద్యోగము వచ్చేజన్మకన్నా ప్రసాదించు నాయనా! అప్పుడుగాని అర్థంకాదు అసలుసంగతి

అంతే. అయిదురోజులయినా వారిదగ్గరనుంచి జవాబులేదు. ఇంకా మూడురోజులుమాత్రం నా సెలవు ఉంది. ముందుకొవాలన్నా తెలికగా సెలవ దొరకదు.

ఒక నిర్ణయానికి వచ్చేసాను. నా అంతట నేనే ప్రొసీడ్ అవుదామనుకున్నాను.

"అమ్మా! వారు రెండువేలకంటే కట్నం యివ్వలేకపోతే .. ఆ అమ్మాయిని చేసుకోవటం యిష్టంలేదా? నీ అభిప్రాయం ఏమిటమ్మా?" సూటిగానే అడిగాను.

"ఉన్నపళాన ఆమ్మాయిని తీసుకొచ్చినా నా కభ్యంతరం లేదురా నాయనా. కాని నీ మంచి మర్యాదకూడ చూసుకో జీవితాంతం గౌరవాలను పంచుకునే ఆట్లదవు. ఏ మాత్రం తొందరపడినా సరి జేసుకునే సమస్యగాదు. పొందిక కుదరక పోయిందా, జీవితాంతం కళ్ళల్లో నలుసువడ్డట్టే..."

అమ్మ చెప్పిందేమిటో అర్థమయ్యే స్థితిలో లేను. సూటుకేసులో బట్టలు సర్దుకుని సరాసరి యిక్కడి కొచ్చాను. ఇక్కడ సెంట్రల్ ఎక్సయిజులో పని చేస్తున్నాడు నా ఫ్రెండు రమేశ్ విషయం వివరంగా చెప్పాను. చలం అతనూ వెళ్ళి రామ చంద్రయ్యను ఈ రోజు రాత్రి నేను వచ్చానని మోడరన్ కేఫకు తీసుకొని వచ్చేటట్లు, నిజంగా వారి పిల్లను నా కంటూ యివ్వటం యిష్టమైతే వారడిగిన రెండు వేల కట్నాలకే ఒప్పేసుకునే టట్లు సరాగాల లతను నా స్వంతం చేసుకునేటట్లు నిర్ణయించు కున్నాము. కాని రమేశ్‌కు సీతారామయ్య తెలుసు. ముఖాముఖి చర్చకు ఆ పరిచయం అడ్డువస్తోంది. నా అభిరుచిల్ని తెలుసుకున్న నీవు తప్ప నా వేపు నుంచి సారధ్యం జరిపేవారు లేరు".

రవి కన్నుదాలా తీక్షణంగా ఉన్నాయి. గుడి ప్రాంగణాలలో కూర్చున్నమాకు, ఆ వెన్నెల రాత్రి నీలా కాశంలో చుక్కలు ముత్యాల్లా తళ తళ మెరుస్తున్నాయి దూరాన కనపడుతున్న చెట్లలో గుసగుసలాడు కుంటున్నాయి పక్షుల జంటలు

"ఇష్యూ చాలా సున్నితమయినది. బహు జాగ్రత్తగ హేండిల్‌చెయ్యాలి. అరితేరిన కెమిస్టునీ సమ పాళ్ళలో సమావేశం జరిపి నీ సామర్థ్యం చూపి ఇటువారు గౌరవ భంగం రాకుండా అటుల వారు రాగం దూరం చేయకుండా, ఇటు మామయ్య ఇంతవరకు సాగతీసిన కథ "ఇలాస్టిక్" లిమిట్" దాటకుండ, అటు నన్ను 'బ్లాక్ మెయిల్' చేద్దా మనుకున్న సీతా రామయ్య నోరు ఎత్తకుండ చేయాలిరా..." ఉద్వేగంతో నిండిపోయింది రవి కంఠం. నిజంగా నాకు అయోమయంగా ఉంది. ఏం చెయ్యాలో అగమ్య గోచరం.

ఇంతచెప్పినా నా కర్థమయింది ముఖ్యమయింది కూడ ఒక్కటే. అతను రవి గాఢంగా ప్రేమిస్తున్నాడు. ఆమెను చేసుకోవాలని ముమ్మాటికి నిర్ణయించాడు. రామచంద్రయ్యకు అతను రవి కివ్వటం ఇష్టమే. అతను కోడలుగా చేసుకోవాలన్న అభీష్టం రవి తల్లికి కూడ ఉంది. మరి యిన్ని యిష్టాలమధ్య రవికి ఈ కష్టాలు ఎలా దాపురించాయి? మామయ్య, సీతారామయ్యల హఠ్టిల్పుకు తట్టుకోలేక పోతోంది. అతని ఆతృత

"అయితే యిప్పుడు ఏంచేయాలిమనం?" అని మాత్రం అన్నాను.

"ఎనిమిది తొమ్మిదింటికల్లా రామచంద్రయ్య గారిని, సీతారామయ్యగారిని మన వాళ్ళు నారూముకు ప్రవేశ పెడతారు. ఆ సమావేశంలో నెగ్గి, లతను నాకు ప్రసాదించు"

కొన్నిప్రశ్నలు అడగకుండ ఉండలేకపోయాను

"లతను నీ కివ్వటం వారికి యిష్టమే నని కొవ టం సమంజ సంకాదేమో?"

"ముమ్మాటికి లేదు. పిల్ల తండ్రికంటే మరివేరే అధారిటీ ఏంకావాలి. నాతో మాట్లాడాడు. అమ్మతో స్వయంగా చెప్పాడు కూడ," రవి అన్నాడు.

"లతను నీవు బాగా లైక్ చేయటం వాళ్ళలుసుగా తీసుకున్నారేమో?" అందుకనే సీతారామయ్య దీమాగా మార్కెట్ల క్రిమేట్ వేస్తున్నాడు" రవి నుంచి సమాధానం దొరకలేదు.

"సరే. రెండు వేలని వాళ్ళు ఒప్పుకొన్నారు కాబట్టి, నన్నుకూడ అంతకే ఒప్పేసుకోమంటావా?" రవి అలూపాడు.

ఇహనాకు ప్రాబ్లమే కనబడలేదు.

అల్లంత దూరంలో దీపాల పందిట్ళు కళ కళ లాడుతున్నాయి. పసుపు బట్టలతో పరమేశ్వరి ఆశీర్వాదం కోసం నవదంపతులు వారితో సిగ్గులమ కూడ మెల్లెక్కిస్తున్నారు. వారిని ఒకటిగ చేర్చిన బంధువుల గుంపు, ఒక్కొకడుగా వరాదకాలు వస్తున్నారు.. కృష్ణ వంతెన మీద, నర్కార్ ఎక్స్‌ప్రెస్ అనుకుంటూ. అలంకరించుకున్న రాజ పర్వంలా హుందాగా దూసుకు పోతూంది.

నా భుజం మీద చేయివేసి రవిలేదాడు వచ్చి

[మిగతా 35 వ పేజీలో]



# వరుడు మారాలి

[20 వ పేజీ తరువాయి]

విరుచుకుని టక్ సర్దుకుని లోలోపల 'వార్'కు సంసిద్ధత చేకూర్చుకుంటూ అడుగులేసుకుంటూ వెడుతున్న రవిని అనుసరించాను.

## 3

"చూడండి. సీతారామయ్యగారు ... చెప్పేది సూటిగా చెప్పండి మనముందువున్నది మన వాళ్ళ జీవితాలు. రాజకీయాలుకాదు" స్టీలుగాజుకళ్ళజోడుతీసి అద్దాలు తుడుస్తూ ఓకచూపు నా మిదకిసిరాడు సీతారామయ్య. పీవెంత అన్న ధీమాకూడా వుంది అ ధోరణిలో,

'రవికి మీ అమ్మాయి విన్వాలనే కదా పెళ్ళి చూపులు ఏర్పరిచింది'

"అవును

'కుర్రవాడు నచ్చాడనే కదా కట్నాలు కానుకలు లాంటి విషయాలు చర్చించింది..."

'అవును.'

"మరి మిమాట తెలుస్తే మనం మిగతా విషయాలు మాట్లాడుకోవచ్చు క్షణంసేపు ఆగాను

ఎదురుగుండా రామచంద్రయ్య సీతారామయ్యలు కూర్చున్నారు, అటుఇటు రవి స్నేహితులు. మధ్య కుర్చీలో కూర్చున్న రవి నన్నే చూస్తున్నాడు.

'రవి లతను చేసుకోవటంలో అధిక ఆసక్తిని చూపిస్తున్నాడన్న సంగతిని మీరు యిదివరకే గ్రహించారని నాకు తెలుసు..." సీతారామయ్య కళ్ళలోకి సూటిగచూస్తు అన్నాను. కళ్ళుతిప్పేసుకున్నాడు.

'మీరన్న రెండువేలకు మాకు యిష్టమే.. అది మేము కట్నంగా తీసుకోవటంలేదు. అమ్మాయికి ఏదయినా చేయించే సదుద్దేశ్యంతోనే ...' సమర్థించాను.

సీతారామయ్య తీక్షణంగా చూసాడు. రామచంద్రయ్య గతుక్కుమన్నారు కొంచెంసేపు నిశ్శబ్దం. సీతారామయ్య మళ్ళీ రామచంద్రయ్యకు ప్రోత్సాహమిచ్చాడు.

'ఈ కట్నం విషయంలో బాగా ఆలోచించాను. లత మా పెద్దమ్మాయి. ఆ అమ్మాయికి ఎంతిస్తే మిగతా ముగ్గురు కూతుళ్ళకు అంత ఇవ్వాల్సి ఉంటుంది అందువల్ల కట్నం నాకు మించిన స్తోమతగా తోస్తోంది ... ఇలా అంటున్నందుకు అన్యథా భావించకండి ... " చెప్పటం ఆపాడు రామచంద్రయ్య.

సీతారామయ్యమొహంలో అధికారంకనబడింది రవి కుర్చీలో వాలిపోయాడు

'రెండు వేలు కట్నం యిస్తామని రవివాళ్ళ అమ్మగారితో మీరే అన్నారుటగా ?"

"వారే అంటున్నారుగా యిప్పుడు యివ్వలేరని' సీతారామయ్య మాట

'చూడండి ఇలా దీనిమీద యింకా చర్చ జరగటం నాకిష్టంలేదు. అయినా అమ్మాయికి ఏం వయసుగనుక ఏదోకలిసొచ్చిందిగనుక ఒద్దనలేము అమ్మాయికూడా ఉద్యోగం చేస్తానని ఉబలాటపడుతోంది నా ప్రయత్నం ఫలిస్తే దేంట్లోనో చేర్పిస్తా పైగా మావారికి స్తోమత కట్నం యిచ్చేంతలేదు దానికి మీరు యిష్టపడకపోతే ... మీరు మరో సంబంధం చూసుకున్నా మాకు అభ్యంతరంలేదు.

సీతారామయ్య మాటలకు రవి షాక్ తిన్నాడు. నా పరిస్థితి చెప్పనవసరంలేదు. చుట్టూ చూసాను అలస్యంచేస్తే కథ అడ్డం తిరుగుతుందేమోనని పించింది

'వరకట్నం అంటే ససేమిరా ఒద్దంటాడు రవికూడ అదర్శాలు మావాడిదగ్గర నెప్పుకోవాలి మీరిస్తామంటే ఒదనలేదు. ఇవ్వలేమంటే కాదనలేదు. సరే మీ యిష్టమొచ్చినట్టే కానీయండి... అనక తప్పిందికాదు

అందరు ఆనందపడ్డారు సమస్యకు జవాబు తెలిసిన మాష్టరులా సీతారామయ్య మామూలుగానే వున్నాడు. నిజం నాకూ అనిపించింది అసాధ్యుడే సీతారామయ్య రవినికార్నర్ చేసి సన్ను ఇర్కౌసమ్‌లో పెట్టాడు. ఏది ఏమయినా రవికి లత దక్కుతుంది రవికదే తృప్తి ... వాడి తృప్తి నాకు సంతృప్తి. మరింకేమి కావాలి.

సీతారామయ్య లేచి నుంచున్నాడు.

'మా అబ్బాయికి 'రేవీకటి' తరువాత మీరు బాధ పడతారేమో ఛలోక్తి విసిరాను.

'ఇప్పుడు మాకా భయాలు లేవు" నవ్వుతూనే అన్నాడు సీతారామయ్య రామచంద్రయ్య శృతి కలిపాడు

'రేపు మంచిరోజు తాంబూలాలు పుచ్చుకొందాం...'

"అలాగే రవి అమ్మగార్ని పిలిపించి..." అన్నాను నేను ఒప్పుకుంటూ రవి హుషారుగానే ఉన్నాడు. నా హృదయం తేలికపడింది.

దగ్గరలో ఉన్న మా చెల్లాయి వాళ్ళను చూసి అటునుంచి డైరెక్ట్‌గా వెళ్ళి పోతానని వీలుంటే విజయవాడలో సర్కారు ఎక్స్‌ప్రెస్‌కు రేపు మీటి అవమని చెప్పాను ఆ రాత్రికి నేను బయలుదేరి వెళ్ళిపోయాను.

## 4

మద్రాస్‌కు పోయే సర్కార్ ఎక్స్‌ప్రెస్ విజయవాడకు వచ్చింది. సెకెండ్ క్లాస్ కంపార్టుమెంటులో సూటుకేసు పెట్టి ఆతురతతో రవికోసం చూస్తూ డోరు దగ్గర నుంచున్నాను అనుకున్నట్లుగానే రవి వచ్చాడు. తనుకూడ ప్రయాణమయినాడులా ఉంది చేతిలో సూటుకేసు కనబడుతోంది.

'చలం గాడీ ద్వారా ఈ ఉత్తరం పంపిందిరా లత" నా ఎదుట నిలబడి అన్నాడు.

తొలిప్రేమ చిత్రీకరణమేమోనని చదవటానికి సమ్మతించలేదు

"పర్వాలేదు. చదవరా అన్నాడు రవి ఉత్తరం ఒద్దికే ఉక్కని అక్షరాలు, గబగబా చదవటం ప్రారంభించాను.

శ్రీ రవిబాబుకు,

తుదకు మీరు కట్నం లేకుండానే చేసుకోదలచుకొన్న 'లత' వ్రాయునది.

తాంబూలాలు పుచ్చుకుంటాము' అని రాత్రి వచ్చి నాన్నగారు నిర్ణయించినమీదట ఈ ఉత్తరం రాయటం అత్యవసరగ అనిపించింది. 'వరకట్నాల నిషేధం. స్త్రీల అభ్యుదయాలలాంటి అంశాలకు అంకితమైన నా వ్యక్తిత్వం ప్రధమంనుంచి మన విషయంలోని మెలికలను గమనిస్తూనేఉంది. ఎక్కడో ఎప్పుడో చదివాను. 'దొంగిలించటానికి వస్తువులు లేక దొంగతనంచేసే అవకాశం లేదు. కాబట్టి దొంగతనం అంటే అసహ్యం. నేను దొంగనుకాను అన్నాడట ఎవరో.

వరకట్నం యిస్తామన్నా వద్దనేవరుడు ఉత్తముడు. కట్నం ప్రసక్తి లేనేలేకుండ. ఎదుటివారి కష్టాలను అర్థం చేసుకుని మసలగలిగేవరుడు అత్యుదయావాది ఉత్తమోత్తముడు. కట్నంకోసం యత్నించి ఆ ప్రయత్నాలు విఫలమైంతరువాత, ఇతర్రతా ఆకర్షణలకు లొంగి, తప్పనిసరిగ కట్నం లేక పోయినా చేసుకుంటానని సమ్మతించే వరుణ్ని .. ఏమనాలో నాకర్థం కావటంలేదు 'అమ్మాయి' అబ్బాయికి నచ్చటమే ఓ భగీరథయత్నంగా తయారయిన ఈ రోజుల్లో..." లబ్బాయి ఎలా ఉన్నాడు ... సీకు నచ్చాడా"అని అడిగిన పాపానపోలేదు సన్నెవ్వరు.

ఏ ఒక్కరడిగినా చెప్పేసి ఉండేదానిని 'నాకు నచ్చలేదూ' అని బయటపడ్డాం కాబట్టి చెబుతున్నా.

పెళ్ళితప్ప స్త్రీ జీవితానికి మరోలక్ష్యం ఏదీ ఉన్నట్టు కనిపించటంలేదు చాలామందికి. ఆమెను అజ్ఞానంలో ఉంచి కేవలం బానిసగా మాత్రమే వినియోగించుకునే పురుషుడు ఎమాత్రం ముందుకు వెళ్ళగలడు?

పెండ్లి విషయంలో పురుషాధిక్యతను నేను సహించను. నా నిర్ణయానికికూడ సమాన ప్రాధాన్యత యివ్వాలనేది నా అకాంక్ష గుండె జబ్బుతో బాధపడుతున్న అమ్మను ఎదురించలేక ఆవేళ మీ ముందు కూర్చున్నానుగాని నిజంగా నాకిప్పుడప్పుడే పెళ్ళిచేసుకోవాలనే ఉద్దేశ్యంలేదు

ఆర్థికంగా వెనుకబడిన నా కుటుంబాన్ని ముందుకు తీసుకురావాలి కొడుకుగా మానాన్నకు కొన్ని రోజులు అండదండలివ్వాలి చెల్లెళ్ళకు కనీసం పె చదివించవరకు చెప్పించాలి

అంతవరకు పెళ్ళి అంటే నాకు 'ఎలర్జీ' నెనివాళ చాలా సంతోషంగా ఉన్నాను. ఈ ప్రాంతపు మహిళా అభ్యుదయ మండలిలో నాకు ఉద్యోగం వచ్చింది నన్నేగాక నా వాళ్ళనుకూడ పోషించే స్థితి భగవంతుడు నాకు కల్పించాడు

పట్టి పెంకి ఘటమని తిట్టిపోస్తున్నారు మా వాళ్ళు

ఏది ఏమయినా నా నిర్ణయం మారదు

ఎక్కువగా రాసాను... అవును, విపులంగా రాయకపోతే మీరు నా కోసమే ఎదురు చూసే ప్రమాదం ఉంది దాన్నుంచి నన్ను నేను రక్షించుకుందామనే ఈ నా కృషి

"ఎవరయినా అమ్మాయికి మీరు నచ్చారంటే

# శ్మశానంలో సాయంకాలం

—దమ్ము శ్రీనివాస బాబు

కాలుతున్న చితిలోనుంచి
పైకెగసిన ఎర్రని మంటలు
దినకరుని అస్తమయం
చాటుతున్నవా ఎర్రని మంటలు
శ్మశానంలో సాయంకాలం
పాడుబడ్డ గోరీలను చూస్తూ
గడచిన జీవితంలో జరిగిన
పరాజయాలను నెమరేసుకుంటూ
కాలుతున్న శవం కేసి
జాలిగా చూశాను.

మంటల కావలి వైపున
కనిపించిందో ఆకారం
ముడతలు పడ ఒంటితో
ముగ్గు బుట్టలా నెరిసిన తలతో
కుంచించుకు పోయిన దృష్టితో
నాకేసి అదోలా చూస్తూ
నవ్వుతోంది ఆ ఆకారం
వెన్నులోంచి వణుకు పుట్టింది
వణుకుతున్న కంఠంతో
నీ వెవరని అడిగాను
నీకై వచ్చి మరియొక దశనని
నవ్వుల మధ్యన చెప్పి
నన్ను పరికించింది
గుండె దడపెంచిందది
ముచ్చెమటలు పోసి
నన్ను కలత పెట్టింది
నేనో నవ యువకుడిని
జీవితాన కొన్నింటినే
వసంతాల చూశాను
నా దరికే నీ వెందుకు?
నాకున్నది, ముందున్నది
ఉజ్జ్వలంపు భవిష్యత్తు
నన్ను విడువు నన్ను విడువు
మని గద్గద స్వరంతో
పలికాను. అర్థించాను.
విజ్ఞాపన త్రోసిపుచ్చి
వెకిల్లిగా నవ్వుతోంది
జేల మనసుతో కోరినా
ఫలితం మాత్రం సున్నాయని
ఆ చూపులకర్థం చెప్పుకొని
ధైర్యంతో అడిగాను.
నాతో నీ కేమి పని?
నిన్నెవ్వరు పంపించగ
నా దరికే తెంచితివని?

ఉలుకులేదు, పలుకులేదు
వికటంగా నవ్వుతూనే
చూపుడు వేలుతో అటువైపు
చూపిందా ఆకారం!
అటుకేసి చూశాను!
కనిపించిన వెన్నెన్నో!
పేదవాడి నోరుకొట్టి
కక్కుర్తితో కడుపుకొట్టి
పెంచిన ధనరాసులతో
మేడమీద మేడ కట్టి
విలాసాల బ్రతుకులలో
ఓలలాడు భామందుల
నివాసాలు, భవనాలు
కష్టించి, చెమటోడ్చి
సంపాదించిన దాంతో
కడుపు నింపుకో బోయే
ఆ నిశీథి సమయంలో;
పిల్లవాడి చేతిలోని
రొట్టెముక్క తిన్నకొని
పారిపోవు గద్దలా
శ్రమజీవుల రక్తంతో
తడిసిన ఆ మెతుకులతో
కట్టుకున్న ఆ మేడలు;
కళ్ళ ఎదుట జరుగుతున్న
అక్రమాలు. అన్యాయాలూ;
ఆర్థిక సంక్షోభంతో
అతుకుల గతుకుల బ్రతుకును
భారంగా యీడుతున్న
నవ యువకున్నైన నాలో
మానసికపు వృద్ధాప్యం
చోటు చేసుకొంది త్రుటిలో
శ్మశానంలో ఆ సాయంకాలం
సంఘంలోని కుళ్ళునాలో
కలిగించిన క్రొత్త దశను
తలచుకుంటూ ఉండిపోయాను.

---

ఆలస్యంచేయక వెంటనే పెళ్ళిచేసేసుకోవటం ఒక విధంగా మీకు మంచిదని నా సలహా అన్యథా భావించరని నా నమ్మకం

ప్రత్యుత్తరాలు జరుపకుండ మీ సంస్కృతిని కాపాడుకుంటారని కొండంత ఆశతో.

శ్రేయోభిలాషి,
లత.

ప్లాటుఫారం దీపాల కాంతిలో రవి మొహంలో పేరుకు పోయిన నిరాశ నిస్పృహ. నిర్లిప్తతలు విస్ఫులంగా కనబడుతున్నాయి.

విజంగా నాకు పెద్దగా ఏడిచేద్దామని పించింది ఒక దీర్ఘమైన నిట్టూర్పు విడిచాను

"మెని ఎస్లిప్ బిట్వీన్ కప్ అండ్ లిప్" ఓకటి ఈవీమైడియర్ అన్నాను.

రవి చిరునవ్వు నవ్వాడు. పేలవంగా ఉంది.

గార్డు పచ్చజెండా ఊపుతూ రెడీ విజిల్ ఊదు తున్నాడు.

'సర్కార్ ఎక్స్‌ప్రెస్ గర్జించి బయలు దేర టంతో కంపార్టు మెంటుకొచ్చిఎడాను రవి 'టాటా' చెబుతూ అడుగులు వేస్తున్నాడు. 'ఇన్ వన్ వేయూ ఆర్ ఆల్సో లక్కీరా' అన్నాను.

సీటులో కూర్చున్న నాకు ఆ విప్లవకుమారి లేఖ ప్రభావంతో బుర్ర షాటుగ పనిచేస్తోంది ఒకవిధంగా ఆ అమ్మాయికూడ రైటేమో ..వంశీరు ..అందరు యిష్టపడ్డారు కాని ఏంలాభం.. బాయ్ ప్రపోజెస్. గర్ల్ డిస్పోజెస్. రైలు ఘోష పెడుతూ, హిస్టారికల్ విజయవాడను దూరం చేస్తూ వేగంగా పరుగిడుతోంది. మాఊరుకు.అదే మదరాసుకు.

★